# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 24 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 312 | పేజీలు 07 | వెల : 6/-



టీపీసీసీ అధ్యక్ష పదవి నియామకం కోసం ఏఐసీసీ ప్రయత్నాలు..

1951 నుండి 15 మంది ఆంధ్ర , తెలంగాణకు చెందిన 9 మంది ఏపీసీసీ అధ్యక్షులు

ఏపీసీసీ అధ్యక్షులుగా రెండు మార్లు పదవి బాధ్యతలు చేపట్టిన అధికారంలోకి తెచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి.

రేసులో డాక్టర్ అద్దంకి దయాకర్, మధు యాష్కిగౌడ్, మహేష్ కుమార్ గౌడ్, సంపత్ కుమార్, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, షబ్బీర్ అలీ, జగ్గారెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క



## ఎవరికి వరించనున్నదో
# టీపీసీసీ అధ్యక్ష పదవి?

టైమ్స్ ఆఫ్ వార్త

(ఖాజా భాయ్ - ప్రత్యేక ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల పండుగలు కొనసాగుతూనే ఉన్నాయి. 2023లో అసెంబ్లీ ఎన్నికలు 2024లో పార్లమెంటరీ ఎన్నికల సందడి ముగిసింది. అధికార విపక్షాల ఆరోపణలు ప్రతి ఆరోపణలు మధ్య కొనసాగాయి. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్ష పదవి నియామకం కోసం ఏఐసీసీ ప్రయత్నాలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర యువ నాయకులు రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్ష పదవితో పాటు ముఖ్యమంత్రి గా కొనసాగుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తెలంగాణలో నూతన టీపీసీసీ అధ్యక్షులుగా నియమించేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు ఢల్లీ వర్గాల భోగట్టా.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 1951లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన నీలం సంజీవరెడ్డి తొలి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆయనతో పాటు15 మంది ఆంధ్ర ప్రాంత నాయకులు, 9మంది తెలంగాణ ప్రాంత నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగిన వారు ముఖ్యమంత్రులుగా పదవి బాధ్యతలు చేపట్టగలిగారు. ముఖ్యంగా 1983/1985లో, 1998/1999లో ఏపీసీసీ అధ్యక్షులుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన చేసిన వేలాది కిలోమీటర్ల పాదయాత్ర ఫలితంగా కాంగ్రెస్ పార్టీని అప్పట్లో అధికారంలోకి తేగలిగారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణకు చెందిన పీవీ నరసింహారావు, జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డి, గడ్డం వెంకటస్వామి, వి.హనుమంతరావు, మజ్జి తులసీదాస్, ధర్మపురి శ్రీనివాస్, కే. కేశవరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో 2014లో ఎఐసీసీ అధ్యక్షురాలు యుపిఏ చైర్మెన్ సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకటన అనంతరం ప్రధమ టీపీసీసీ అధ్యక్షులుగా పొన్నాల లక్ష్మయ్య నియమితులైన విషయం తెలిసిందే. ఆనంతరం సోనియా గాంధీ కుటుంబానికి విశ్వాసపాత్రుడైన ఎన్.ఉత్తమ కుమార్ రెడ్డి 2015 నుండి 2021వరకు టీపీసీసీ అధ్యక్ష పదవి లో కొనసాగారు. ఆయన హయంలో కాంగ్రెస్ పార్టీ ఎఐసీసీ ఊహించిన విధంగా ఫలితాలు రాకపోవడం అనేకమంది ఎమ్మెల్యేలతో పాటు నాయకులు వాటిని వీడి టీఆర్ఎస్‌లో చేరీ పార్టీని బలహీనపరిచిన సందర్భాలలో టీడీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఏనుమల రేవంత్ రెడ్డి చేరి టీపీసీసీ అధ్యక్ష పదవిని చేపట్టారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చేసిన విమర్శలను తనదైన శైలిలో తిప్పికొట్టే సామర్థ్యం కలిగిన ఆయనను అధిష్టానం టీపీసీసీ అధ్యక్షులుగా కొనసాగించిన విషయం తెలిసిందే.. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం అధిక మోతాదులో ఉండటంతో ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పలు రకాల ఆరోపణలు, ప్రత్యారోపణలు, గాంధీభవన్ మెట్లక్కనని మరికొందరు ప్రతిజ్ఞలు చేయడం, కోట్ల రూపాయలు వెచ్చించి టీపీసీసీ అధ్యక్ష పదవిని కొనుక్కున్నారని మరికొందరు నేతలు ఆరు పనులు చేసి ఇరుకున పెట్టాలని చూసినప్పటికీ అధిష్టానం రేవంత్ రెడ్డి నే టీపీసీసీ అధ్యక్ష పదవిలో కొనసాగించిన విషయం తెలిసిందే.

ఆయన హయంలోని అసెంబ్లీ ఎన్నికల జరగటం మెజార్టీ సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చకచక జరిగిపోయిన విషయం కూడా పాఠకులకు తెలిసిందే. ఎన్నికల అనంతరం సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సీఎం పదవి కోసం పోటీబడ్డ ఏఐసీసీ మాత్రం రేవంత్ రెడ్డి నాయకత్వంపై నమ్మకం

మిగతా 6లో..



# పాలనకు బుద్ధుడే స్ఫూర్తి

- నేటి సమాజానికి బుద్ధుని సందేశం అవసరం
- ధ్యాన మందిరానికి ఎస్డీఎఫ్ నిధులు : సీఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధ విహారలో ధ్యానమందిరానికి అవసరమైన నిధులను స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్డీఎఫ్) నుంచి మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గౌతమబుద్ధుని జయంతిని పురస్కరించుకుని బుద్ధ విహారను సందర్శించిన ఆయన అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసూయ, అసహనం, స్పర్థలు, ఉద్వేగాలు నిండిన వాతావరణం నెలకొని ఉన్న నేటి సమాజానికి బుద్ధుని సందేశం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఆయన సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరి వద్దకు తీసుకెళ్లేందుకు ఒక వ్యక్తిగా, ప్రభుత్వపరంగా అవసరమైన సహాయాన్ని అందించ నున్నట్టు తెలిపారు. విహారకు వచ్చిన తనకు గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని సీఎం తన అనుభవాన్ని వెల్లడించారు. రాజ్యం, అధికారమున్నా%‰% ాటిని కాదని 29 ఏండ్ల వయసులోనే శాంతి కోసం బుద్ధుడు పరితపించారని గుర్తుచేశారు. ఆయన సిద్ధాంతం 2,500 ఏండ్లుగా నిలబడి ఉందని తెలిపారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థముందనీ, ఆ సూక్తి నుంచి తాను ఎంతో స్ఫూర్తిని పొందినట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. తాను ఏ పనినైనా ఎంతో ధ్యానంతో చేస్తానని చెప్పారు. విహార నుంచి ఒక పాఠశాలను నిర్వహించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బుద్ధిస్టులకు అన్ని రకాల సహాయ, సహకారాలుంటాయనీ, రాష్ట్రంలో బౌద్ధ భిక్కువులకు తగిన గౌరవం ఉంటుందని భరోసానిచ్చారు. ధ్యానాన్ని ఒక పనిగా చేయడం కాదనీ.. ప్రతి పనిని ధ్యానంగా చేయడాన్ని పాటించాలని సీఎం సూచించారు." సమాజంలో అశాంతి, అసూయలను అధిగమించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మంచి సందేశం, ఆలోచనలను పెంపొందించుకోవాలి. సమాజానికి మేలు చేయాలన్న తలంపును ఇతరులకు పంచాలి. గౌతమ బుద్ధుడి సందేశం అందరికీ స్ఫూర్తిదాయకం, అనుసరణీయం. మహాబోధి బుద్ధ విహార్‌కు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా, పూర్తిగా సహకరిస్తుంది. ధ్యాన మందిరం కోసం నిధులు కేటాయిస్తాం. ప్రతిపాదనలు పంపితే ఎన్నికల కోడ్ ముగిశాక నిధులు మంజూరు చేస్తాం" అని ఆయన హామీనిచ్చారు.

## నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం (24వ తేదీ) నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్3వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ పరీక్షలు రాసేందుకు సుమారు 4.27 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించారు. మొదటి, రెండో ఏడాది విద్యార్థుల కోసం రోజూ రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. మొదటి సెషన్‌ను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తారు.

## భువనగిరి ఏరియా ఆసుపత్రిలో పడకేసిన వైద్యం..




7లో..

కల్లం వద్ద నిద్రిస్తుండగా నరికి చంపిన దుండగులు

రాజకీయ కక్షలే కారణమంటూ కుటుంబ సభ్యుల ఫిర్యాదు

మంత్రి జూపల్లి, అనుచరుల ప్రమేయం ఉందన్న బీఆర్ఎస్

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్

పరాకాష్ఠకు చేరిన బీఆర్ఎస్ శవరాజకీయాలు: జూపల్లి

## ప్రజాపాలన కాదు..
# ప్రతీకార పాలన



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదని.. ప్రతీకార పా లన అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అ న్నారు. వనపర్తి జిల్లా, చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి (50)ని గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి చంపారు. ఈ సంఘటన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సంచలనం సృష్టించిది. మండలంలోని వేలగొండ గ్రామం నుండి అమ్మాయిపల్లి వరకు శ్రీధర్‌రెడ్డి అంతిమ యాత్ర కొనసాగింది. అంతిమ యాత్రలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంఎల్ఎలు ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, పార్టీ నాయకులు రంగినేని అభిలాష్ రావు తదితరులు పాల్గొని ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
24-05-2024
2

## బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ అలీమ్ సస్పెండ్...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ అలీమ్ ను నిర్మల్ జిల్లా కలెక్టర్ దివ్య సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న అలీం అంతకుముందు నిర్మల్ జిల్లా భైంసా మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు. భైంసా లో పనిచేస్తున్న సమయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తూ, అక్రమాలకు పాల్పడినట్లు కలెక్టర్ విచారణలో తేలడంతో కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**ఈ నెలాఖరి వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం**

**రైతుల అధైర్య పడొద్దు అండగా ఉంటం**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి పాపన్నపేట్





స్థానిక పాపన్నపేట మండలంలోని కొడపాక గ్రామలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొలుగోలులో రైతుల అధైర్య పడద్దని రైతులకు అండగా ఉ ంటామని,ధాన్యం చివరి గింజ వరకు కొంటామని,జిల్లాలో ధాన్యం సేకరణ ఈనెల ఆఖరి వరకు పూర్తి చేస్తామన్నారు. ధాన్యం కొను గోలులో రవాణా కోసం ఇతర జిల్లాల నుంచి అదనపు వాహనాలు తెప్పించామని, అదనపు వాహనాలలో లోడింగ్ నడుస్తుందన్నారు.దళారులను నమ్మొద్దని,కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యం కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## అలరించిన పోలీస్ కళాజాత ప్రదర్శన



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం బస్టాండ్ ప్రాంతంలో గురువారం నిర్వహించిన పోలీస్ కళాజాత ప్రదర్శన చూపారులను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా పోలీస్ కళాజాత కళాకారులు వారి ఆటపాటలతో షీ టీం, సైబర్ నేరాలపై, సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని, షీ టీం కు సంబంధించి 87 12 68 6094కు బాధితులు కాల్ చేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందని సూచించారు. షీ టీం బాధ్యతలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం సభ్యులు ప్రభాకర్, సాయిలు, శేషారావు, షీ టీం బృందం సభ్యులు ఉమెన్ పీసీ ప్రియాంక, నసురుల్లాబాద్ ఎస్సై, పోలీస్ సిబ్బంది ,పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా జోరుగా మట్టి దం దా



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రం నుంచి మిర్జాపూర్ వైపు వెళ్తున్న బీర్కూరు శివారులోని చెరువులో భారీగా మట,మొరం దందా కొనసాగుతుంది.ఈ విషయమై. సంబంధిత రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టనట్లు వ్యవ హరించడం పట్ల పలు ఆరోపణలు వెతుతున్నాయి.దీంతో పలువురు గ్రామస్తులు ఈ అక్రమ దందాపై కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.అధికారులను కలెక్టర్ అక్రమ దందా అరకట్టేలా ఆదేశించినట్లు తెలిసింది. ఫిర్యాదులు వెళ్తున్నప్పటికీ అక్రమ దందా వైపు కన్నెత్తి అధికారులు చూడకపోవడం పట్ల ప్రజలు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు.ఇకనైనా ఈ అక్రమ దందాను అరికట్టేలా సంబంధిత శాఖ అధికారులు స్పందించెనో.లేదో వేచి చూడాల్సిందే ...

## ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసే వరకు కేంద్రాలు తెరిచే ఉంటాయి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



కల్హారం మండలం లోని వరిగుంతం లో ఏర్పాటు చేసిన సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సంద ర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరి శీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లా డుతూ వారిగుంతం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొను గోలు ప్రక్రియ తుది దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉ న్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు.గత ఖరీఫ్ లో 2023-24 సీజన్లో 16,994.80 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి 389 రైతులకు 3.74 కోట్లు చెల్లించడం జరిగిందని,ఈ యాసంగి 2023 24 లో ఇప్పటివరకు 380 మంది రైతుల నుండి 17,158 గంటల ధాన్యం కొనుగోలు చేశారని , ఇంకా సుమారుగా 4000 కింటల ధాన్యమును కొనుగోలు చేసి ఒక వారంలో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తిచేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతము వరి ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుచున్నవని గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,34,5,66 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం కొనుగోలు కేంద్రాల్లో సుమారు ధాన్యం కొనుగోలు పూర్తికాలేదు కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,27,707.800 లా మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 52,575 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ 367.23 కోట్లు చెల్లించడం జరిగింది.123 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయింది అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సబ్జెక్ట వ్యక్తం చేశారు జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా ప్రతిఘటన కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని 34 బాయిల్డ్ బిల్లులు 31 రా మిల్లులకు ధాన్యం కేటాయించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు మన జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు 10,000 ల మెట్రిక్ టన్నుల, మహబూబ్నగర్ జిల్లాకు 40 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 600కు పైగా లారీలు అందుబాటులో ఉన్నామన్నారు. ఇవి కాకుండా అగరముగా 150 లారీల వరకు తెప్పించడం జరుగుతుందన్నారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అకాల వర్షాలకు రైతులు కంగారు పడొద్దని ప్రతి రైతు పండించిన ప్రతి దాన్యం చివరి గింజలను కొనుగోలు పూర్తి చేస్తామని ,ప్రతి సెంటర్ ధాన్యం చివరి గింజ కొనే వరకు కొనుగోలు చేసే వరకు పనిచేస్తుందని తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు , సంబంధిత ధాన్యం కొలుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం



**గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి**

**ఇంటర్మీడియట్ విద్యాధికారి- సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 1 వరకు జరగనున్నాయి. ప్రతి రోజు ఉదయం 9 నుండి 12 గంటల వరకు మరియు 2.30 నుండి 5.30పరీక్షలు జరుగుతాయి.ఈ సారి కూడా నిమిషం నిబంధన అమలు లో ఉంటుందని, విద్యార్థులందరూ 8 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ప్రైవేట్ కళాశాల యాజ మాన్యాలు హాల్ టికెట్స్ విద్యార్థులకు జారీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలుంటాయని,విద్యా ర్థులందరూ తమ హాల్ టికెట్స్ నెట్ సెంటర్ నుండి కూడా పొందవచ్చని,ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్య నారాయణ తెలిపారు.జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.జనరల్ విభాగం లో 5,822 విద్యార్థు0లు, ఒకేషనల్ విభాగంలో 288 విద్యార్థులు పరీక్షలు హాజరు కానున్నారు.పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అన్ని పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలను ఏర్పాటు చేసాము.పరీక్షలను పర్యవేక్షించడానికి,జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లోని హై పవర్ కమిటీ తో పాటు జిల్లా పర్యవేక్షణ కమిటీ ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం,నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.పరీక్షలలో విద్యార్థులు ఎవరికీ కూడా ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు,మొబైల్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని తెలిపారు.పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం హెల్ప్ లైన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9603615652 /76710333232 సంప్రదించాలని తెలిపారు.ఇంటర్ పరీక్షలలో ఒత్తిడిని ఎదుర్కోవడానికి టెలి మానస్ కార్య క్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 14416 /180091441655 కి కాల్ చేసి మానసిక నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనికి ఎక్కువ మంది హాజరు కావాలి

**డి.ఆర్. డీ. ఏ.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి.**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, డి.ఆర్.డి.ఏ. మెదక్ జిల్లా పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి పై అనగా, కూలీలకు ఉపాధి పనులపై అవగాహన కల్పించి, ఎక్కువ మంది కూలీలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకొనుట, కూలీలకు సకాలంలో చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకొనుట, కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు (త్రాగు నీరు, షేడ్ నెట్, ఓర్స్ ప్యాకెట్ల పంపిణీ, మొదలగు) కల్పించుట, పనులలో నాణ్యత, నర్సరీ ఎస్టిమేషన్స్, అమృత్ సరోవర్ పనులు మొదలగు అంశాలపై మెదక్ జిల్లా సమస్త అదనపు కార్యక్రమ అధికారులతో మరియు ఇంజనీరింగ్ కన్సల్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించి, తగిన సూచనలు జారీ చేయడం జరిగినది.

## టిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన కోరిపల్లి సునీత దంపతులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

వందనం మాజీ సర్పంచ్ కోరిపల్లి సునీత, శ్రీను దంపతులు టిఆర్ఎస్ గుడ్ బై చెప్పి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకోన్నారు.కార్యక్రమంలోజిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు,ఆలస్యం వీరప్రసాద్ పాల్గొన్నారు

## విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

**మండల వ్యవసాయ అధికారి.**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసూర్లబాద్ మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి విత్తనాల కొనుగోలు పై సంబంధిత రైతులకు సంపూర్ణ స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు..వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలరు నుంచే రైతులు విత్తనాలు కోనుగోలు చేయాలి.సీల్ సరిగ్గా ఉన్న బస్తాలను, ధ్రువీకరణ పత్రం (ట్యాగ్) ఉన్న వాటిని ఎంపిక చేసుకోవాలి.బస్తా ప్యాకెట్పై గడువు తేదీ, రకం పేరు, లాట్ నంబర్లను గమనించాలి. కొనుగోలు బిల్లుతోపాటు నెంబర్, విత్తనరకం, గడువు తేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రసీదు పొందాలి.రైతు సంతకం కూడా బిల్లుపై ఉండేలా చూసుకోవాలి.ప్రైవేటు విత్తన సంస్థలు చేసే ప్రచారానికి ఆకర్షితులై విత్తనాలు కొనుగోలు చేయరాదు.విత్తనాన్ని ఎంచుకునే ముందు వ్యవసాయ అధికారి, శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలి. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన విత్తనాలుంటే వాటిని తీసుకోవడం ఉ త్తమం.ఎరువులను లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే కొనాలి. కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిసరైన బిల్లులు పొందాలి.డీలర్ బుక్లో రైతువిధిగా సంతకం చేయాలి.మిషన్కుట్టు ఉన్న ఎరువు బస్తాలు మాత్రమే కొనాలి.సీసంతో సీల్ ఉందో లేదో నిశితంగా పరి శీలించాలి.బస్తాపై ప్రామాణిక పోషకాలు, ఉత్పత్తిదారుల వివరాలు ఉండాలి. కొనుగోలు చేసిన ఎరువులు విషయంలో ఏదైనా అనుమానం వస్తే వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించాలి.విత్తనాలు కొనేముందు జాగ్రత్తలు పాటించాలి..రైతులు విత్తనాలు కొనేముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయడం మంచిది. అలాగే క్రిమి సంహారక మందులు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో గడువు తేదీ, విత్తనరకం తదితర వివరాలను గమనించాలి. కొనుగోలుకు తప్పనిసరిగా రశీదు పొందాలి అని ఆయన రైతులకు సూచించారు. జాగ్రత్తలు పాటించని యెడల రైతులను మోసపోవాల్సి వస్తుందని తెలిపారు. అందుకని రైతులు వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు సూచించిన జాగ్రత్తలు తూచా తప్పకుండా పాటించి అధిక దిగుబడి పొందెందుకు కృషి చేయాలని రైతులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు,తదితరులు ,పాల్గొన్నారు.

## ఘనంగా బొర్రగణేష్ ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







ఎడపల్లి మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై స్వయంబుగా వెలసిన బొర్ర గణపతి ఆలయ11వ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం 6గంటలకు ఆలయంలో గణ పతికి అభిషేకము,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బొర్ర గణపతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.అతి పురాతనమైనది స్వయంబుగా వెలసిన బొర్రన్నకు అర్చకుల మంత్రోచ్ఛరణలతో భక్తి శ్రద్దలతో అభిషేకం,పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.ఉదయం ఆలయం వద్ద భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో శుభోదయ కాలనీ

**సాయంత్రం 7:30 గంటలు దాటిన వెలగని వీధి దీపాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో గత కొద్ది రోజులుగా వీధి దీపాలు ఆలస్యంగా వెలుగుతున్నాయి.సాయంత్రం 7:30 గంటలు దాటినా కూడా విద్యుత్ దీపాలు వెలగడం లేదు అంటూ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సకాలంలో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలంటూ శుభోదయ కాలనీవాసులు కోరుతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
24-05-2024


# పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి

### అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



గురువారం రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్ళలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి, తిమ్మరాయిపేట ప్రభుత్వ ప్రాథమిక. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేయాల్సిన మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూళ్ళలో నీటి సరఫరా,విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదోడ్ల మరమ్మతు,నీటి సదుపాయం,పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు ఎన్నిహస్కూళ్ళలో పనులు మొదలు పెట్టారు?ఎన్ని పూర్తి అయ్యాయో చర్చించారు.పనులు నాణ్యతతో చేయించాలని,ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఎంపికైన 562 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఇప్పటి వరకు అభివృద్ధి పనులు ప్రారంభమై 60% పనులు పూర్తయినాయని, డీఈఓ కలెక్టర్కు వివరించగా మిగతా పనులు వారంలో పూర్తి చేసి పెయింటింగ్ సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో పనుల పురోగతిపై సమీక్షించి త్వరితంగా పూర్తయ్యేలా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. ఆయా అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం, ఏఈ మహేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## సంక్షోభంలో చేనేత పరిశ్రమ

### స్వచ్ఛమైన పట్టు చీరల స్థానంలో ప్రింటింగ్ డూప్లికేట్ చీరను తయారు చేస్తున్న కేటుగాళ్లు

### దిక్కుతోచని స్థితిలో చేనేత కార్మికులు

### పద్మశాలి యువజన సంఘం నాయకులు సింగం కృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం చేనేత కార్మికులు చేతితో తమ మగ్గాల మీద తయారుచేసినటువంటి స్వచ్ఛమైన పట్టు చీరల స్థానంలో కొంతమంది కేటుగాళ్లు ప్రింటింగ్ డూప్లికేట్ చీరలను తయారుచేసి విక్రయిస్తున్నారు అని పద్మశాలి యువజన సంఘం నాయకులు సింగం కృష్ణ తెలియజేశారు.ఒక పట్టు చీర ధర 10000 పదివేల రూపాయలు ఉండగా ప్రింటింగ్ డూప్లికేట్ చీర కేవలం 1000 ఒకవెయ్యి రూపాయలకు మాత్రమే లభిస్తుంది.ఈ పరిస్థితి వల్ల చేనేత కార్మికుల ఉత్పత్తులు చీరలు అమ్ముడుపోక గుట్టలు గుట్టలుగా చీరలు పెరుగుపోయాయి. వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ఎక్కువ మంది జీవనం సాధించేటువంటి వృత్తి చేనేత వృత్తి. ఇటువంటి వృత్తి కుంటు పడడం వల్ల చేనేత కార్మికులు రోడ్డున పడ్డారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ డూప్లికేట్ ప్రింటింగ్ చీరల తయారీని అడ్డుకొని చేనేత కార్మికులు ఉత్పత్తి చేసినటువంటి చీరలను అమ్ముకునే సౌకర్యం కల్పించి,చేనేత కార్మికులను ఆదుకోవాలని చేనేత కార్మికులు కోరుకుంటున్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

### ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బచ్చన గోని చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,దూసరి వెంకటేష్ గౌడ్,ఉప్పల వెంకటేష్,బాకారం గణేష్,అందే నరేష్ యాదవ్, మారగోని శంకర్,రేవనపల్లి గోపాల్,సింగం కృష్ణ,బద్దుల మురళి యాదవ్,పల్లె రాములు,బద్దుల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మృతదేహం లభ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని కృష్ణా నగర్ తండా అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని మహిళ(35) మృతదేహం లభ్యమైనట్లు బాన్సువాడ రూరల్ సీఐ సంపంగి సత్య నారాయణ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలికి సుమారుగా 35 ఏళ్ల వయసు ఉంటుందని, ఆమె ఒంటిపై గులాబీ రంగు చీర, బంగారు రంగు జాకెట్ ధరించి ఉన్నాయని, అలాగే నలుపు రంగు స్కార్ఫ్ కూడా ఉన్నట్లు సిఐ వెల్లడించారు. కాగా మహిళా అటవీ ప్రాంతానికి వచ్చి ఆత్మహత్య చేసుకున్నదా లేక ఎవరైనా చంపేసి ఆచూకీ తెలియకుండా మృతదేహాన్ని ఇక్కడికి తెచ్చిపడేశారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మహిళను గుర్తించిన వారు తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

### తెలంగాణ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ,శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల మాజీ సర్పంచ్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి,మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తల పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థపై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములోనీ గ్రామపంచయతి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో, ఆర్మూర్ జ్యూడిషనల్ కోర్టు న్యాయమూర్తి వేముల దీప్తి, మరియు నిజామాబాద్ ఎక్సయిజ్ జ్యూడిషనల్ న్యాయ మూర్తి వడ్డె హరికుమార్, పాల్గొని ప్రజలకు న్యాయవ్యవస్థ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ, గ్రామాలలో చిన్నచిన్న కారణాలతో గొడవలు సృష్టించుకొని, కోర్టుల చుట్టు తిరిగి డబ్బు,సమయం వృధా చేసుకొంటారని, ఇలాంటివి జరిగికుండా జాగ్రత్త పడాలని అన్నారు.ముఖ్యంగా మీరు గ్రామాలలో దొరికే (కృతిమ) కల్లు తాగి ఆరోగ్యం చెడగొట్టుకుంటుంన్నారని అన్నారు. యువత పార్టీల పేరిట మందుకు అలవాటుపడి భవిష్యత్తు పాడుచేసుకుంటున్నారని అన్నారు. అలాగే రైతులు పండించిన పంటను రోడ్లమీద ఆరబోయడమువలన ప్రమాదాలు జరుగు చున్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్త పాడాలని సూచించారు. కార్యక్రమములో వీరితోపాటు ఎం ఆర్ ఓ షఫీ, ఎం పి ఓ తోపారంశ్రీనివాస్, మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు, ఎంపిటీసీ వెంకటేశ్వర్ రావు.గ్రామ పంచాయతీ ఇంచార్జ్ సెక్రెట్రి సురేష్, ఆశవర్కర్లు, అంగన్వాడి, మాక్లూర్ వీడిసి అధ్యక్షులు నరేందర్, గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ పౌర్ణమి..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలో బుద్ధ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో జెండా ఎగురవేసి బుద్ధ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాగరే బాబయ, బగరే నగేష్, అన్నల్ల శ్యామ్, భాగరే రాహుల్, అన్నోళ్ళ అశోక్, అన్నోల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా విక్రయిస్తున్న ఎండు గంజాయి పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



అక్రమంగా విక్రయిస్తున్న 1200 గ్రాముల ఎండు గంజాయిని ఎక్సైజ్ టాస్కోర్స్ బృందం పట్టుకుంది.డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ నిజామాబాద్ కే. మల్లరెడ్డి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ నిజామాబాద్ సి.ఐ సి. హెచ్. విలాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా ఖానాపూర్ గ్రామంలోని జన్నపల్లి రోడ్డులో గల డిజె అండ్ సన్స్ వే బ్రిడ్జ్ సమీపంలో బీహార్ రాష్ట్రానికి చెందిన రుదల్ శర్మ అనే యువకుడి వద్ద ఉన్న బ్యాగులో 1200 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది. అక్రమంగా కలిగి ఉండి విక్రయిస్తున్న కారణంగా ఆ 1200 గ్రాముల గంజాయినీ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం సీజ్ చేశారు.చర్యల నిమిత్తం ఆ నేరస్తుణ్ణి అరెస్ట్ చేసి ఎస్.హెచ్.ఓ నిజామాబాద్ లో అప్పగించారు.ఈ దాడులలో ఎక్సైజ్ సీ.ఐ విలాస్ కుమార్, సిబ్బంది సలీం, సాగర్ రావ్, కిరణ్ కుమార్,నీలీరాజు,నర్సయ్య చారీ, గోపి పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులుగా కల్పన ఏకాంత్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులుగా కల్పన ఏకాంత్ గౌడ్ ఎలాల ఈశ్వరయ్య ,జనరల్ సెక్రటరీగా సురరం ముత్యం రెడ్డి ని నియమించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి.. శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు అనంతరం వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డికి శేరి లింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్కి తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ ఛైర్మన్ నల్ల సంజీవ రెడ్డి ,వైస్ ఛైర్మన్ బి.కృష్ణ ముదురాజ్,రంగారెడ్డి జిల్లా ఛైర్మన్ వీరేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యరాజన్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్యారం పోటీల కోలాహలం

### మొదటి రెండు రోజులు ఇన్స్టిట్యూషనల్ జట్ల మధ్య మ్యాచులు

### ప్రపంచ హాయ్ క్రీడాకారులకు హొరాహొరీగా పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయస్థాయి క్యారం పోటీల కోలాహలం అంతరించింది. క్యారమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్షుడు క్యాతం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక దాస్ నగర్ లో గల నవ్యభారతి గ్లోబల్ స్కూల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 20 సంస్థలను ఈ టోర్నీకి ఆహ్వానించారు. అదేవిధంగా వెటర్న్ విభాగంలోనూ పోటీలు నిర్వహించనున్నారు. అయితే ప్రారంభమైన తొలి రెండు రోజుల పాటు ఇన్స్టిట్యూషనల్ విభాగం లో పోటీలు ప్రారంభించారు.మొదటిరోజు మ్యాచుల వివరాలు ఇలా...ఇందులో పురుషుల డబుల్స్ విభాగంలో ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా జైన్ ఇరిగేషన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 2-1 తేడాతో జైన్ ఇరిగేషన్ జట్టు విజయం సాధించింది. సిద్ధాంత వాడేకర్ (ఏ ఏ ఐ ) అభిజిత్ త్రిపాంకర్ (జే ఐ ఎస్ ఎల్) మధ్య జరిగిన మ్యాచ్లో సిద్ధార్థ వాడేకర్ 08 -22, 25-22 , 25-22 తేడాతో గెలుపొందగా జైద్ అహమద్ ( జే ఐ ఎస్ ఎల్ ) శివ దయాల్ (ఏ ఏ ఐ) మధ్య జరిగిన మ్యాచ్ లో 13 - 17, 25 - 23 - 18 జైద్ అహమద్ గెలుపొందగా ,సందీప్ దీవే, రహీం ఖాన్ - ముష్రఫ్ వహీద్ ఇబాల్ ల మధ్య జరిగిన డబుల్స్ మ్యాచ్ లో జే ఐ ఎస్ ఎల్ జట్టు విజయం సాధించింది. మహిళల జట్టు విభాగం లో సి సి ఎస్ సి ఎస్ బి జెడ్ సి ఏ జి జట్టుపై రెండు ఒకటి తేడాతో గెలుపొందింది. మ్యాచ్ వివరాలు వినీత ( సి సి ఎస్ సి ఎస్ )బి స్వర్ణలత (సిఏజి) లలో 22 17 19 16 తేడాతో వినీత గెలుపొందింది. రెండవ మ్యాచ్లో నీలం గౌడ్ ఆర్ షర్మిల సి ఏ జి జరిగిన సింగిల్స్ మ్యాచ్లో 7- 24, 23- 10 ,20 - 10 తేడాతో నీలం విజయం సాధించగా గీత శంకర్ రింకి రాజన్ సిఐజి జట్టు సవితాదేవి సమిధ (సిసిఎస్సిఎస్బి) ల మధ్య జరిగిన డబుల్ మ్యాచులు 25 -14, 20- 23, 25- 7 తేడాతో సిఐజి జట్టు విజయం సాధించింది. శుక్రవారం కొనసాగింపు మ్యాచులు జరగనున్నాయి.

## బిసి కులాల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలుతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం కుల జనగణన అనంతరం బిసి కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలని బహుజన లెఫ్ట్ పార్టీ - బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి, ఎంబిసి లకు వర్గీకరణతో కూడిన బిసి రిజర్వేషన్ అమలు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ - బిఎల్ పి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదని వెల్లడించారు.బిసి కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయని రాజకీయ పార్టీలు బిసి ద్రోహులే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధిస్తే కుల జనగణన నిర్వహించి స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్ అమలుతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీ మేరకు వెంటనే కుల జనగణన నిర్వహించిన అనంతరం జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు బిసి రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దండి వెంకట్ డిమాండ్ చేశారు. గతంలో స్థానిక సంస్థలకు బిసి రిజర్వేషన్ 33 శాతం ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం 25 శాతానికి తగ్గించి 18 శాతం బిసి కులాల రిజర్వేషన్ అమలు చేసి రాజకీయంగా బిసి కులాలకు తీరని ద్రోహం చేసిందని దండి వెంకట్ ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో బిసి కులాల సంఘాలు కుల జనగణన అనంతరం జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్ అమలుతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. బిసి రిజర్వేషన్ అంశంపై కలిసి వచ్చే సంఘాలు, రాజకీయ పార్టీ లతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, నగర అధ్యక్షులు ఎం. అజయ్ జిల్లా కమిటి సభ్యులు దండు జ్యోతి, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
24-05-2024
4

## ఎన్నికల విధులు నిర్వహించిన కార్మికులను ఆన్ డ్యూటీ గా పరిగణించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన సింగరేణి క్లరికల్, ఎస్ అండ్ పిసి సిబ్బంది విధులను ఆన్ డ్యూటీ గా పరిగణించి, వారికి టిఏ, డిఏ అవకాశం కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని పర్యటనకు వచ్చిన సింగరేణి డైరెక్టర్(పా), ఆపరేషన్స్ ఎన్వికె శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉన్నప్పటికీ, పారిశ్రామిక వివాదాల చట్టం అమల్లో ఉండగా, బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కొన్ని రాష్ట్రాలలో ఆన్ డ్యూటీ గా పరిగణించినప్పటికీ, తెలంగాణలో మాత్రం సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు అన్ డ్యూటీ గా ప్రకటించకపోవడంతో వారికి వార్షిక హాజరులో నష్టం జరగడంతో పాటు దీపావళి బోనస్, లాభాల వాట తదితర అంశాలలో సైతం ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. వెంటనే ఎన్నికల విధులు నిర్వహించిన కార్మికులకు అన్ డ్యూటీ గా ప్రకటించి, వారికి టిఏ, డిఏ అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకొని, వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్డేపల్లి కుమారస్వామి, ఎస్ అండ్ పిసి పిట్ కార్యదర్శి పుప్పాల నాగేంద్రప్రసాద్, నాయకులు బండి మహిపాల్, సాయికిరణ్, మందిమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దొనికెల రమేష్, కార్యదర్శి చెట్టి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ ఎంపికలకు విశేష స్పందన

### వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న సుమారు 150 మందికి పైగా క్రీడాకారులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపికలకు విశేష స్పందన లభించింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి పర్యవేక్షణలో స్థానిక జి జి కాలేజ్ గ్రౌండ్ లో ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ సీజన్ కోసం అండర్ 19, అండర్ 23 టి20 టోర్నమెంట్ కోసం ఈ ఎంపికలు చేపట్టారు. ఇందులో భాగంగా పాల్గొన్న క్రీడాకారులకు బౌలింగ్, బ్యాటింగ్, కీపింగ్, ఫీల్డింగ్ అంశాలపై ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24న హైదరాబాద్ లో జరిగే అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపికలలో కోచ్ లు నయీముద్దీన్, లలిత్ రెడ్డి, సూరజ్, రాజేందర్, పారస్ తదితరులు నిర్ణయితలుగా వ్యవహరించారు. ఎంపికైన వారి వివరాలు అరుణ్, రక్షిత్ సాయి, అహ్మద్, సాయిరాజ్ రెడ్డి, మధు, సయ్యద్ గుఫ్రాన్, ప్రతాప్, ఎం. రాహుల్, ఆర్ రాహుల్, వెంకటేష్, షేక్ అతీఫ్, అబ్దుల్, విజయ్, సంతోష్, మొహమ్మద్ అస్రాఫుద్దీన్, కే. సచిన్, పి. సచిన్, ఇమాద్, దినేష్ కుమార్, ప్రణీత్, ఏబుల్, సాహిల్ జోషి, సంజయ్, ఫనాన్, అబ్బూ, వర్షిత్, యాసిన్, షేక్ అద్నాన్, మణికంఠ, సాత్విక్.


# అవయవ దానం ముందుకొచ్చిన దంపతులు

### మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో అవయవ దానం

### దంపతులు దూలం శ్రీనివాస్, అంజలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-


మరణానంతరం సైతం సమాజానికి ఉపయోగపడాలని ధృడ సంకల్పంతో మరణాంతరం తమ శరీరాన్ని దానం చేయాలని నిశ్చయించుకొని, తమ పెళ్లిరోజు సందర్భంగా పట్టణానికి చెందిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(ఎస్కేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, ఆయన సతీమణి దూలం అంజలి దంపతులు అవయవ దానం చేశారు. గురువారం తమ 13వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోపతి వెల్ఫేర్ సొసైటీ కి అవయవ దానం చేస్తూ అంగీకార పత్రాలు అందజేశారు. అనంతరం శ్రీనివాస్, అంజలి దంపతులు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిన్నతనం నుంచే ప్రజల కోసం పనిచేశారని, మరణానంతరం సైతం ఆమె తన శరీరాన్ని వైద్య పరిశోధనకు అందజేయడం



జరిగిందని గుర్తు చేశారు. ఆమె స్ఫూర్తితో తాము సైతం అదే బాటలో ప్రయాణించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం సోపతి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ భీం పుత్ర శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి లు మాట్లాడుతూ, శరీరం, రక్తదానం చేయాలంటే మనుషుల్లో ఉన్న భయం, మూఢత్వ మూలంగానే చేయ లేక పోతున్నారని,దీనితో సమాజానికి ఉపయోగపడే కొత్త కొత్త ఆవిష్కరణలు జరగలేక పోతున్నాయన్నారు. శ్రీనివాస్, అంజలి లు ఎంతో చైతన్యంతో ముందుకు వచ్చి, శరీర దానం చేయడాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్ తరానికి ఉపయోగపడే విధంగా ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సంకె రాజకుమారి, సంకె శ్రీనిత, సంకె సుశాంతి, పలువురు శ్రీనివాస్, అంజలి లను అభినందనలు తెలియజేశారు.

## భిక్కనూర్ సిద్ధ రామేశ్వర ఆలయంలో వాస్తు హెూమ పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్





ఈరోజు జరిగిన వేద పారాయణంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ ఆలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోనే అతి ప్రాచీనమైన పురాతన మందిరం సిద్ధరామేశ్వరాలయం ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కూడా ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమం చేపడతానని అన్నారు.సనాతన ధర్మంలో వేదాలుహొఅత్యున్నతమైన ద్యోతకం మరియు అధికారం.హొవేదాలు ఖచ్చితంగా మౌఖిక సంప్రదాయం మరియు నాలుగు,హొఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వవేదంగాహొవిభజించబడ్డాయి . వేల సంవత్సరాలుగా, నాలుగు వేదాలు వ్రాయబడకుండా కేవలంహొగురు–శిష్య పరంపరహొప్రకారం జపించబడ్డాయి .వేద పురోహితులు వేదాలలో శక్తివంతమైన పవిత్ర మంత్రాలను పఠించారు, ఇవి అద్భుతమైన శక్తిని మరియు ప్రకంపనలను సృష్టిస్తాయి, ఇవి సృష్టిని ఉద్ధరించడానికి జడ పదార్థం యొక్క చీకటి శక్తులను ఎదుర్కొంటాయి వేద పారాయణం వల్ల ఏవైనా దోషాలు ఉన్న తొలగిపోతాయి వేదపారాయణం చేయడం వల్ల పాజిటివ్ వైబ్రేషన్ ఏర్పడుతుంది.వేదపారాయణం ప్రదర్శకుడికి మన వేదాల యొక్క అంతిమ జ్ఞానాన్ని మరియు ఆనందాన్ని ఇస్తుంది. కార్యక్రమాన్ని నిర్వహిస్తు నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన సీనియర్ న్యాయవాది రామ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి,టి సి సి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసిబి ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎడ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి , నరసింహారెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ బృందం తనిఖీల్లో ఎండు గంజాయి పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ నగరంలో ఎక్సైజ్ బృందం తనిఖీలలో భాగంగా ఎండు గంజాయి పట్టుకున్నారు.నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ వి. సోమి రెడ్డి సూచనల మేరకు కే. మల్లా రెడ్డి ఆదేశాలకు మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ బృందం ఖిల్లా చౌరస్తా నిజామాబాదు లో గంజాయి విక్రయిస్తున్నారు అనే సమాచారం మేరకు ఖిల్లా చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో (1.220)కేజీల గంజాయి లభించిందని అధికారులు వెల్లడించారు.ఈ దాడుల్లో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు షాదుల్ల ఖాన్ అని తెలిపినట్లు చెప్పారు. ఇంకొక వ్యక్తి పరారీ అయ్యాడని, పరారీలో ఉన్న వక్తి గురించి విచారించగా అతని పేరు ఎం. డి. యూనస్ అలియాస్ రిజ్వాన్ నుంచి గంజాయి తీసుకొని విక్రయిస్తున్నానని షాదుల్ల ఖాన్ చెప్పారాన్నారు. మొత్తం ఎండు గంజాయి (1220 ) గ్రాములు పట్టుకున్నామన్నారు. పై ఇద్దరి పై కేసు నమోదు చేసామన్నారు.సాదుల్ల ఖాన్ ను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఎండి యునస్, పరారీలో ఉన్న యునుస్ ను త్వరలో పట్టుకొని అరెస్టు చేస్తామని ఎస్ హెచ్ ఓ బి. దిలీప్ తెలిపారు. షాదుల్లా ఖాన్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఎన్ డి పి ఎస్ 1985 చట్టం ప్రకారం గంజాయి కలిగి ఉండటం, విక్రయించడం నేరమని, వీరిపైన కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జారిగిందన్నారు. ఈ తనిఖీలలో నిజామాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. దిలీప్, ఎక్సైజ్ ఎస్ ఐ లు సుష్మిత, సింధు, సిబ్బంది ప్రభాకర్, షబ్బీరుద్దీన్, సంగయ్య, దారి సింగ్, సంజయ్ పాల్గొన్నారు.

## వైభవంగా బీరప్ప ఉత్సవాలు

### భక్తిశ్రద్ధలతో పోచమ్మకు బోనాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల ప్రతినిధి:-

జిల్లాలోని సీతారాంపల్లి గ్రామంలో గొల్ల, కురుమ కులస్తులు సంయుక్తంగా కలిసి చేస్తున్న కుల గురువు అయ్యల భీరయ్య, కామరాతి కళ్యాణ వారోత్సవాల్లో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామంలోని సుమారు 120 కు పైగా గొల్ల,కురుమ కుటుంబాల మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. భీరప్ప కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించే భీర్ల పూజారులు పసుపుతో వీర గంధాలు ఒళ్లంతా పూసుకొని, డోలు, తాళాల చప్పుళ్ళు నడుమ కటారులతో చేసే ప్రత్యేక విన్యాసాలతో పాటు పలు రకాల వైవిధ్యమైన డోలు విన్యాసాలతో నృత్య, కళా ప్రదర్శనలు చేసుకుంటూ, ఊరిలోని పోచమ్మ దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లి, పోచమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో శివశక్తుల పూనకాలు, భీర్ల పూజారుల కథల నడుమ బోనం సమర్పించారు. డోలు విన్యాసాలలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న కళాకారులు, వారి విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుల పెద్ద మనుషులు, కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తుంది.

## ఘనంగా పూర్ణాహుతి, చక్రతీర్థం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం లో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు మహాపూర్ణహుతి, చక్రతీర్థ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, ఆయన సతీమణి సవిత మనోహర్ లు హాజరై, పూజా కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో కొత్తగా నిర్మించిన పుష్కరిణి(కోనేరు)ని ప్రారంభించి, చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఈ అండ్ ఎం ఏజీఎం నాగరాజు, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, పట్టణ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన నేరన్యాయ చట్టాలు దేశ అంతర్గత భద్రతలో గొప్ప మైలురాయి




### నూతన చట్టాల మీద పోలీసు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి: సిపి తరుణ్ జోషి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

జూలై ఒకటవ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు మరియు విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద సిబ్బంది అందరికీ సంపూర్ణ పరిజ్ఞానం అవగహన కల్పించేందుకు మహేశ్వరం జోన్ పరిధిలోని లా అండ్ ఆర్డర్ విభాగం ఉన్నతాధికారులు మరియు అన్ని స్థాయిల సిబ్బందికి ఆర్.సి.ఐ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రిటైర్డు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు నూతన చట్టాల మీద సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ జులై ఒకటవ తేదీ నుండి అమలులోకి రానున్న భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా మనదేశం అంతర్గత భద్రతలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించనుందని పేర్కొన్నారు. మనదేశం స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలసపాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ మరియు శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. అమలులోకి రానున్న నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. రాచకొండ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం లకు సంబంధించిన పలు చట్టాల న్యాయశాస్త్ర గ్రంథాలను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్లకు, డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు మరియు ఇతర పోలీసు విభాగాలకు అందించడం జరిగిందని, ప్రతీ ఒక్కరూ పూర్తి శ్రద్ధతో నూతన అంశాలను నేర్చుకోవాలని ఆదేశించారు. ఇంతకాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని,నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలు పూర్తిగా మార్చడం లేదని,ప్రస్తుత సమాజాన్ని మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షలు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు కొన్ని అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని తెలిపారు. ప్రతీ స్టేషన్లోనూ సిబ్బందితో నూతన చట్టాలకు సంబంధించిన అంశాల మీద అంతర్గత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నూతన నేరన్యాయచట్టాల మీద జోన్ల వారీగా సమీక్షా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఏసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
24-05-2024




## ధాన్యం కొనుగోలులో అవకతవకలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్**

**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల ప్రతినిధి:-
చెన్నూరు నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు పాల్పడిన వారిపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెసి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలోని దుబ్బపల్లి, పొన్నారం, దుగ్నేపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దుగ్నేపల్లిలో కాంటా లోపం వల్ల ప్రతి వడ్ల బస్తాకు కిలో నుండి కిలో న్నర తూకం వేసి, రైతులను మోసం చేయడం జరిగిందన్నారు. పొన్నారంలో రైతుల వడ్లు కొని, రసీదు ఇచ్చే సమయంలో వడ్లకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు జతచేసి, రైతుల వడ్లలో వారికి కొంత భాగం కేటాయిస్తూ, మోసం చేస్తున్నారని , దుబ్బపల్లిలో ప్రతి లారీకి 8 క్వింటాళ్ల వడ్లు తక్కువగా వచ్చాయనే సాకుతూ రైతులు మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ మూడు వడ్ల కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవినీతిపై పూర్తి ఆధారాలు చూపిస్తూ, ఈ చర్యలు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై, కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెన్నూరు నియోజకవర్గంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, అవకతవకలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపీపీ మంత్రి బాపు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సమ్మిరెడ్డి, సోమనపల్లి ఎంపీటీసీ తుమ్మల తిరుపతిరెడ్డి, నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, కిరణ్ , అర్జున్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో దారుణం..యువతిపై దాడి...

**తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడిన యువతి**

**ఆసుపత్రికి తరలింపు..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో దారుణం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు యువతిపై దాడి చేసి దారుణంగా గాయపర్చి ఆయువతిని నిర్మానుష్య ప్రాంతంలో వదలి వెళ్లారు. ఈసంఘటనలో యువతి తీవ్రంగా గాయపడి ఉండగా అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఉదయం అటువైపుగా వెళ్లిన వారు చూసి పోలీసులకు సమాచారం అందించడంతో యువతిని బోధన్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామ శివారులో వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతానికి



చెందిన 15ఏండ్ల యువతిని జానకంపెట్ గ్రామ శివారులోని నిజాంసాగర్ ప్రధాన కాల్వపై గుర్తు తెలియని వ్యక్తులు ముఖం పై దాడిచేసి దాడి చేసి గుర్తుపట్టలేనంతగా గాయపరిచి అక్కడే వదలి వెళ్లారు. ప్రస్తుతం యువతి మాట్లాడలేని స్థితిలో ఉంది. ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. యువతి పై దాడి చేసి కెనాల్ కట్ట వద్ద పడేసి ఉంటారని అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. యువతి స్పృహలోకి వస్తేనే తనపై జరిగిన దాడి, వ్యక్తుల గురించి వెల్లడించే అవకాశాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. అయితే ముందుగా ఆయువతిని గుర్తుతెలియని యువతిగా భావించగా ఆ తరువాత యువతి వివరాలు వెల్లడయ్యాయి. యువతి తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే గాని ఈ కేసు కొలిక్కి వచ్చే అవకాశం లేదు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు దుర్మరణం పాలైన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మల్కప్ప హెూంగార్డు నరేందర్ తో కలసి పెట్రోలింగ్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం ఏడు గంటల 50 నిమిషాల సమయంలో అయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నట్లు పెట్రోలింగ్ విధుల్లో ఉన్న వారికి 100 నెంబర్ ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగా అక్కడ 60-65 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ఓ వ్యక్తి రక్తపు మడుగులో పడి చనిపోవడం గమనించారు. తరువాత పోలీసుల విచారణలో శ్రీకర హాస్పటల్



నుండి అయాన్ డిజిటల్ వైపు వైపు ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఎల్బీనగర్ ఎక్స్ రోడ్ నుండి ఫ్లైఓవర్ వైపు (%ూ%24 వై 7689) డీసీఎం వాహనం వేగంగా నిర్లక్ష్యంగా దూసుకు వచ్చి ఫ్లై ఓవర్ స్టార్టింగ్ పాయింట్ వద్ద ఆ వ్యక్తిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం ముందు టైరు అతని తలపై నుండి వెళ్లడంతో పాటు, అతని ఎడమ కాలు ఎడమ చేతికి గాయాలయ్యాయి దీంతో ఘటనా స్థలంలోనే ఆ వ్యక్తి మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన డీసీఎం డ్రైవర్ హరి ప్రసాద్ గా గుర్తించడం జరిగిందని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపారు.

## చదువుల తల్లి సరస్వతి మా మెదక్ జిల్లా..

**కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మెదక్ జిల్లా ప్రతినిధి







పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన. బాల బాలికలకు అభినందన సన్మాన సభ కార్యక్రమం నిర్వహణ గురువారం రోజున మెదక్ పట్టణంలో హెచ్ కన్వెన్షన్ హాల్ నందు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన, విద్యార్థినీ విద్యార్థులకు అభినందన సన్మాన సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు సుమారు 400 మంది ఉత్తమ ఫలితాలు సాధించి మెదక్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మంచి పొజిషన్లో నిలబడడం గర్వకారణం అని వివరించారు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా యంత్రాంగ తరఫున శుభాకాంక్షలు తెలిపారు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల గుణాత్మక విద్య వల్లే ఇది సాధ్యపడిందని చెప్పారు విద్యార్థులకు పదో తరగతి ఓ తొలిమెట్టులాంటిది. వారి బంగారు భవిష్యత్‌కు దశ, దిశను నిర్దేశించేది పదో తరగతి. పదిలో మంచి ప్రతిభ కనబర్చితే విద్యార్థుల భవిష్యత్ బంగారు బాట పడుతోంది. విద్యార్థుల జీవితంలో విలువైన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం అంటే అనుకున్నంత సులువు కాదు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న తరహాలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యను అందించడం గర్వకారణం అని చెప్పారు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేశారని వివరించారు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఒక ప్రణాళికలను సిద్ధం చేసుకొని ముందుకు సాగుతూ చదివించారన్నారు. ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకెళ్లి. రోజు వారీగా సబ్జెక్ట్ స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థుల సందేహాలను తీర్చి. ఎలా రాస్తే మార్కులు ఎక్కువగా వస్తాయి, ఎలా చదవాలి అనే టిప్స్‌ను వివరిస్తూ పరీక్షలకు సిద్ధం చేయడం వల్ల. వందశాతం ఉత్తీర్ణత, 10 జీపీఏ ఖచ్చితంగా సాధించారన్నారు. అయితే ఉన్నత విద్యలోకి ప్రవేశించేందుకు మాత్రం సాధారణ ఇంటర్మీడియట్ వైపు మొగ్గు చూపుతారు. ఎందుకంటే ఉన్నత విద్యారంగానికి ఇది 'గేట్ వే' లాంటిది. అన్నారు. విద్యార్థి అభిరుచి, సామర్థ్యం రెండింటినీ దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు కూడా ఏ గ్రూపులో చేరాలనే విషయమై అతడికి సలహా ఇవ్వాలన్నారు. విద్యకు వారధి లాంటి ఇంటర్మీడియట్‌లో గ్రూపును ఎంచుకోవడమే అత్యంత కీలకమైన అంశం. ఈ గ్రూపుమీదే మిగిలిన (ఉన్నత) విద్య అంతా ఆధారపడి ఉంటుందని. విద్యార్థి కెరీర్‌ను నిర్దేశించే కీలకమైన మలుపు ఈ కోర్సే. అని చెప్పారు. అందుకే మీ కెరీర్ గైడెన్స్ పై అవగాహన పెంపొందిస్తున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ తర్వాత ఎవరెవరు ఏ సబ్జెక్టు తీసుకొని ఏ రంగంలో రాణించగలుగుతారు విద్యార్థినీ విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు కొంతమంది ఇంజనీర్స్, డాక్టర్స్, టీచర్స్, ఐఏఎస్‌చదువుతామని ముక్తకంఠంతో చెప్పడంతో వారందరినీ కలెక్టర్ అభినందించారు ఇదే వరవడి కొనసాగిస్తూ ప్రణాళిక ప్రకారం విద్యను అభ్యసించాలని అన్నారు. అనంతరం 10/10 ,9.8 , 9.5 సాధించిన విద్యార్థులను మెమొంటో సర్టిఫికెట్లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత కళాశాల ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. 10/10 ర్యాంకులు సాధించిన విద్యార్థులను మెమొంటోలు సర్టిఫికెట్లతో అభినందించిన జిల్లా కలెక్టర్ తదితరులు

1). పి.సరస్వతి (చెగుంట బాలికల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ),2). అక్షిత -(చేగుంట మోడల్ స్కూల్ ), 3)పావని (చెగుంట మోడల్ స్కూల్ ), 4)శ్రీవాణి (హవేలీ ఘనపూర్ మహాత్మ జ్యోతి బాపులే స్కూల్ ), 05) శ్రీనిధి-( హవేలీ ఘనపూర్ మహాత్మ జ్యోతి బాపులె స్కూల్ ), 06) నందిని-(రంగంపేట గ్రామం , కూల్చరం మండలం ప్రభుత్వ పాఠశాల ), 07)శరణ్య-( మెదక్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ), 08)జయశ్రీ -(తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ),09)శిరీష-( తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ), 10) కార్తీక (తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ),11) సాత్విక శంకరంపేట్( ఆర్) (మోడల్ స్కూల్ ),12)షేఖ్ అమిన -(గోమరం గ్రామం శివంపేట్ మండలం ప్రభుత్వ పాఠశాల),13) కీర్తన -(తూప్రాన్ మహాత్మ్ర జ్యోతి బ్యాపులే స్కూల్), 14)స్నేహ-( తూప్రాన్ మహాత్మ జ్యోతి బాపులె స్కూల్ ), 15) నందిని-( వెల్దుర్తి మహాత్మ జ్యోతి భాపులే స్కూల్ ), 16) మౌనిక -(వెల్దుర్తి మహాత్మ జ్యోతి బాపులె స్కూల్ ), 17) వినయశ్రీ (తూప్రాన్ ప్రభుత్వ బాలికల స్కూల్)

## కిష్టాపూర్ లో ఘనంగా కుస్తీ పోటీలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గురువారం ఘనంగా కుస్తీ పోటీలు కొనసాగాయి. కొబ్బరికాయ కుస్తీ నుంచి చివరికిస్తి సుమారు 2000 లకు పైగా కొనసాగినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతి ఏటా గ్రామంలో కుస్తీ పోటీ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కుస్తీ పోటీల సందర్భంగా జాతర కార్యక్రమం కొనసాగింది. గ్రామ ఆడబిడ్డలతో పాటు, బంధువులు తదితరులు విచ్చేసి జాతరలో పాల్గొన్నారు. చిన్నారుల కోసం ఆటవస్తుల దుకాణాలు వెలిశాయి. స్థానిక మల్ల యోధులతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన మల్లయోధులు కుస్తీ పోటీలో తలపడ్డారు. కుస్తీ పోటీలు తిలకించేందుకు వచ్చే వారికి అన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెన్ బాబురావు, గ్రామ పెద్దలు నర్సారెడ్డి, శ్రీనివాస్ జెట్టి, మాజీ సర్పంచ్ గంగొండ, ఎంపిటిసి ఎర్రభారతి సాయిలు, పుల్లెన్ ఫీ రయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ పరిసర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని హయత్ నగర్ ఏఈ బి.ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి నిర్వహణ పనులు చెట్ల నరికివేత కారణంగా 33/11 కె.వి హయత్ నగర్ ఎస్ఎస్ నుండి 11 కె.వి మదర్ డైరీ ఫీడర్ నుండి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని దీని ఫలితంగా లెక్చరర్స్ కాలనీ, బాలాజీ నగర్,క్రీడా,డీర్ పార్క్ ప్రాంతాలు,33/11 కె.వి హయత్నగర్ ఎస్ఎస్ నుండి మదర్ డైరీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఫలితంగా టీ నగర్,ఆదిత్య నగర్, ఎల్లారెడ్డి కాలనీ,హెూ వార్డు స్కూల్ లైన్ లో విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడనుందని హయత్ నగర్ ఏఈ బి. ఆంజనేయులు తెలిపారు.

## ఘనంగా జెఎన్‌టియూ మాజీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహా రెడ్డి వీడ్కోలు సభ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జేఎన్టీయూ యూనివర్సిటీ కి మూడు సంవత్సరాపాటు వైస్ ఛాన్స్ లర్ గా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి సెమినార్ హల్ లో యూనివర్సిటీ ఉద్యోగస్తులు కాలేజీ లో ని ప్రొఫెసర్స్ కాంటాక్ట్ అధ్యాపకులు, పని చేసే ఉద్యోగస్తులు ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశం లో యూనివర్సిటీ రెక్టర్ డా కె విజయ కుమార్ రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ , డా కె .వేంకటేశ్వర్ రావు పలువురు డిపార్ట్మెంట్ డైరెక్ట్ ర్లు ఫైనాన్స్ ఆఫీసర్ పరీక్ష ల విభాగం డైరెక్ట్ ఏ అరుణ కుమారి , డాక్టర్ శ్రీదేవి, పలువురు పాలొగొన్నారు పలు డిపార్ట్మెంట్ విబ్జగాడిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి తన పదవి కాలం లో సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ కొన్ని కొన్ని సందర్భల్లో తాని మీ పట్ల కఠినం గా ప్రవర్తించి ఉండ వచ్చు, మీకు భాధ కలిగించి ఉండవచ్చు కాని అది అంతా కూడ పరిపాలన లో భాగం, నా వృత్తి ధర్మం గా భావించండి. నా ఉద్యోగధర్మం నేను పాటించతప్పదు నేనే కాదు ఆ స్థితి లో ఆ పదవి లో ఎవ్వరు ఉన్నాకూడ వారి వారి విధులు నిర్వహించడం ఉద్యోగధర్మం వైస్ ఛాన్సలర్ వస్తూ ఉంటారు పోతూ ఉంటారు యూనివర్సిటీ, కాలేజీ ఎప్పుడు ఉంటుంది మీరు కాలేజీ కోసం యూనివర్సిటీ అభివృద్ధి కోసం



కృషి చేయాలి, అప్పుడే మన జీవితం భగవంతుడు మనకు ఇచ్చిన ఓ అవకాశాన్ని సమాజం కోసం విద్యార్థులు కోసం ఉపయోగపడే లా చేయాలి, పని చేసుకొని పోవడం అలవాటు చేసుకొని పొతే ఫలితం అదే వస్తుంది ఆ ఫలితం అందరికి మేలు చేస్తుంది అన్నారు. ఈ సందర్బంగా పేరు పేరు న ప్రతి ఒక్క రికి డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి కృతజ్ఞతలు తెలియ చేశారు. చివరిగా డా రాజేష్ ఖన్నా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అధ్యాపకలు తన కవిత్వముతో సభను ముగించారు....

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఉగ్గంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కంచనపల్లి రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రజనీకాంత్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గండ్ల భద్రయ్య, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వెంకట్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజు, గ్రామ ఉపాధ్యక్షుడు మేగ్య, ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షులు యాకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీ పాల్, సేవాలాల్ కమిటీ అధ్యక్షుడు జగన్, తదితరులు ఉన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
24-05-2024
6

# అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేరు వాడుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా చర్యలు**

**లంచాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి పై కఠిన చర్యలు చేపట్టాలి**

**రంగారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ అధికారికి వినతిపత్రం అందజేత**

**బి.ఎస్.పి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





లంచాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాలని బహుజన సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామం సర్వేనెంబర్ 206 %ఠ%191 లో పురం బలవంత రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి దొడ్డి దారిన అక్రమంగా పర్మిషన్లు సంపాదించుకొని 600 గజాల స్థలంలో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, ఈ విషయంపై పలుమార్లు ఎంపీ ఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బలవంత రెడ్డితో బేరసారాలు కుదుర్చుకొని ప్రభుత్వాదాయానికి గండి కోడుతూ జి ప్లస్ టు పర్మిషన్ ఇచ్చి జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేరును వాడుకుంటూ అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా అక్రమ నిర్మాణదారుడు బలవంత రెడ్డి చర్యలు ఉన్నాయంటూ ఆయన ఆరోపించారు. చరవాణి ద్వారా ఫిర్యాదు చేస్తే పంచాయతీ కార్యదర్శి పై చర్య లు తీసుకు ంటామంటూ తూతూ మంత్రంగా వ్యవహరి స్తున్నారన్నారు. ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి ఏకమై బలవంత రెడ్డి తో కుమ్మక్కై అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్న వారిని తక్షణమే విధుల నుండి తొలగించాలని లేనియెడల అన్ని భావ సారూప్య పార్టీలను కలుపుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా పంచాయతీరాజ్ అధికారిని కలిసి సంబంధిత ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించవలసిందిగా వినతిపత్రంలో కోరడం జరిగిందని గ్యార మల్లేష్ తెలిపారు.

# వైద్యో నారాయణ హరి... ప్రతి వైద్యుడు సేవాభావంతో రోగులకు వైద్యం చేయాలి

**ఫ్రీ మెడికల్ క్యాంపును ప్రారంభించిన బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వైద్యో నారాయణ హరి ప్రతి వైద్యుడు సేవాభావంతో రోగులకు వైద్యం చేయాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మూసాపేట కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి చున్ను పాష ఆధ్వర్యంలో నవ యువక యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన ఫ్రీ మెడికల్ క్యాంపును రమేష్ గురువారం ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఈ సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మహమ్మద్ ముస్సి నీ రమేష్ అభినందించారు షుగర్ అండ్ థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య పరీక్షలు మూసాపేట పరిధిలో పలు బస్తీల్లో వారం రోజులు పాటు కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. వేణు శ్రీను సంతోష్ మల్లేష్ యాదవ్ మహేష్ గౌడ్ నయీం మోసిన్ జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకండి వాటిని ధరిచేరనీయకండి

**డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బనగిరి చైతన్య రెడ్డి**

**బాలానగర్ సీఐ నవీన్ కుమార్‌కు డీవైఎఫ్ఐ వినతిపత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ, బస్తీలో యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, మత్తు పదార్థాలను అరికట్టేందుకు బుధవారం డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బనగిరి చైతన్య రెడ్డి బాలానగర్ సీఐ నవీన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో, బస్తీలలో నిర్మానుష్య ప్రదేశాలను ఎంచుకుని కొందరు యువకులు మత్తు పదార్థాలను సేవిస్తూ స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకొవాలని, గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో యువత, తల్లిదండ్రులతో కలిసి మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఇందులో భాగంగా పోలీసులు సైతం భాగస్వామ్యం కావాలని, యువతకు తమ వంతు అవగాహన కల్పించి మాదకద్రవ్యాల నిర్మూలకు కృషి చేయాలని, ముఖ్యంగా నిర్మానుషమైన ప్రదేశాలలో ముఖ్యంగా రాత్రి వేళలో గస్తీ నిర్వహించాలని సీఐ నవీన్ కుమార్ కు వినతి పత్రం ద్వారా కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకునేందుకు పెట్రోలింగ్ పెంచుతామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతి భద్రతకు సహకరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుట్టమీద కార్తిక్, డీవైఎఫ్ఐ నాయకులు నగేష్ సతీష్ కుమార్, ఎస్. మల్లేష్, శ్రీను, రాజు, అభి, అరుణ్, అనిల్, మాజీ డీవైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే పల్లి నర్సింగ్ రావు 12వ వర్ధంతి వేడుకలు

**వడ్డేపల్లి నర్సింగ్ రావు చేసిన సేవలు చిరస్మరణీయం : రాజేశ్వర్ రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఖనిజా అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వడ్డేపల్లి నర్సింగ్ రావు 12వ వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు నర్సింగ్ రావు తనయుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారు అని, సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం, ఆయన స్ఫూర్తితోనే మనం అందరం ముందుకు వెళ్ళాలి అని పిలుపునిచ్చారు.

# ఎట్టకేలకు రోడ్డుపనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ డక్ ఫారం నుండి, ముల్లంగి వరకు వెళ్లె రోడ్డు,వేయటానికి,అధికారులు కంకర చదును చేసి వదిలేసినా సంగతి తెలిసిందే, దీనిపై బాట సారుల ఇబ్బందులు, ప్రమాదాల గురించి, ఎన్నో కథనాలు పత్రికలలో వెలుబడ్డాయి.అయితే ఎట్టకేలకు బుధవారం నుండి ఈ రోడ్డు పనులు (తారు రోడ్డు) ప్రారంభమయ్యాయి. దీనితో అటుగా వెళ్లె ద్విచక్ర వాహనదారులు, అటుగా మండల కార్యాలయానికి, పట్టనానికి వెళ్ళు ప్రయాణికులు,ఆనందం వ్యక్తపరుస్తున్నారు

# అమ్మ ఆదర్శ్ పాఠశాల పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం రోజున అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశాల్లో జిల్లాలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాట్లు స్కూల్స్ ప్రారంభంనకు ముందు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపిడివో,లు డి ఇ లు, ఏ.ఇ లు ఓనర్ షిప్ గా పనులు పూర్తి చేయాలన్నారు. గూగుల్ స్ప్రెడ్ షీట్ తయారు చేసి రోజువారీ పనుల పనితీరుని పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాల 438 కి గాను 432 గ్రౌండింగ్ అయ్యాని, మిగతావి రెండు రోజుల్లో గ్రౌండిగ్ అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలల రూపు రేఖలు మార్చే విధంగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ నర్మదా డీఈఓ రామారావు, సంబంధిత మండలాల ఎంపీడీవోలు డిఇలు, ఏఇ లు సంబంధిత అధికారులలు పాల్గొన్నారు.

# ఎవరికి వరించనున్నదో టీపీసీసీ అధ్యక్ష పదవి?

(మొదటి పేజీ తరువాయి)..

ఉండడంతో రేవంత్ రెడ్డినే సీఎం గా కొనసాగుతున్నారు. రాజకీయాలలో శాశ్వత శత్రువులు శాశ్విత మిత్రులు ఉండరన్నానుడికి కాంగ్రెస్ పార్టీ నేతలు రుజువు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గంలో కొనసాగుతున్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. అయితే పార్టీని సమర్థవంతంగా నడిపించేందుకు అధిష్టానం టీపీసీసీ అధ్యక్ష పదవిని సమర్థవంతుడ్కెన నాయకుడికి అప్పచెప్పాలన్న యోచనలో ఏఐసీసీ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది మైనార్టీ వర్గానికి చెందిన సీనియర్ నాయకులు పార్టీలో రాణిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క మైనార్టీ నాయకుడికి టీపీసీసీ అధ్యక్ష పదవి వరించకపోవడం విశేషం. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఆశావాహుల్లో, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిలు ఆశిస్తున్నట్లు సమాచారం.. అదేవిధంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ అద్దంకి దయాకర్ తో పాటు బీసీ సామాజిక వర్గాలు చెందిన మధుయక్షి గౌడ్, మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, సంపత్ కుమార్ లు బరిలో ఉండగా మైనార్టీ వర్గానికి చెందిన షబ్బీర్ అలీ, ఆదివాసి వర్గాల చెందిన ఎమ్మెల్యే సీతక్క కూడా టీపీసీసీ పదవి రేసులో ఉన్నట్లు విశ్వసియ సమాచారం. ఆశావాహుల్లో అత్యధిక మంది ఉన్నత విద్యాభ్యాసం తో పాటు రాజకీయ అనుభవం కలిగిన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం నిమ్మికల్ గ్రామానికి చెందిన అద్దంకి దయాకర్ దీర్ఘకాలంగా తెలంగాణ ఉద్యమంలో పనిచేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక కాంగ్రెస్ పార్టీలో చేరి తనద్కెన శ్కెలిలో రాజకీయ పోరాటం కొనసాగిస్తున్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా బరిలో దిగి స్వల్ప మెజారిటీతో ఓటమిపాల్కెనప్పటికీ మొక్కవోని ధ్కెర్యంతో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ కామర్స్, సెయింట్ పెట్రిక్స్ కాలేజ్ నుండి ఎంసీఏ డిగ్రీ పొందారు. ఈసారి తన అదృష్టాన్ని పరిష్కరించుకోనున్నారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మధుయాక్షి గౌడ్, నిజాం కాలేజీ నుండి డిగ్రీ చేసిన అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎల్ ఎల్ బి, ఎల్ఎల్ఎం పూర్తి చేసి అమెరికాలో ప్రాక్టీస్ చేశారు. 2004లో నిజాంబాద్ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. ఉన్నత విద్యావంతుడ్కెన అతను టీపీసీసీ అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు సమాచారం.. బొమ్మ మహేష్ గౌడ్ నిజాంబాద్ లో డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్, క్రీయాశీల రాజకీయాలలో పాల్గొం టూ 1994లో బీచ్‌పల్లి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2013 14 లో ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థ చ్కెర్మెన్ హోదాలలో పనిచేసారు. 2024లో ఎమ్మెల్సీ కోటా కింద కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తను కూడా టీపీసీసీ అధ్యక్ష పదవిని కోరే అవకాశం మెండుగా కనిపిస్తుంది. ఏఎస్ సంపత్ కుమార్ అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ఇతను డిగ్రీ పూర్తి చేసి టీచర్ కావాలని బిఎడ్ కూడా పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన నాడు ఆలంపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన



అతను 2018, 2023లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల సందర్భంగా కర్ణాటక కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులుగా పని చేశారు. ప్రస్తుతం మహబూబ్ నగర్ లోక్ సభ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఇతను కూడా టీపీసీసీ అధ్యక్ష పదవి ప్లేస్ లో ఉన్నట్లు సమాచారం. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ భీంగల్ మండలం రెహమత్ నగర్ కు చెందిన ఈయన యువజన కాంగ్రెస్‌లో పనిచేస్తూ 1994లో చిన్న వయసులోనే డిచ్‌పల్లి నియోజకవర్గం నుండి బరిలో దిగి ఓటమి పాలయ్యారు. 2013లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చ్కెర్మన్ గా 2014లో పీసీసీ జనరల్ సెక్రెటరీగా 2021 నుండి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేస్తూ 2024లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. టీపీసీసీ ఆశావాహుల్లో ప్రముఖంగా టీపీసీసీ అధ్యక్ష పదవి కోరేవారిలో ఆయన ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఎం.అంజన్ కుమార్ యాదవ్ ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు 2004, 2009లో ఎమ్మెల్యేగా విజయం సాధించి 2014, 2019లో ఓటమి పాలయ్యారు. సికింద్రాబాద్ లోకసభ నియోజకవర్గాలలో మంచి పట్టున్న నాయకుడు. టీపీసీసీ కోసం ఈయన కూడా వివరంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నల్గొండ జిల్లాకు చెందినవారు 2016-2018 సంవత్సరాలలో ఎమ్మెల్సీగా, 2018లో భువనగిరి పార్లమెంట్ ఎంపీగా గెలుపొందారు. అనంతరం మునుగోడు అసెంబ్లీ ఎన్నికలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. 2023 అక్టోబర్ 25న బిజెపి పార్టీలో చేరి సంచలనం సృష్టించి అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మునుగోడు నియోజకవర్గంలో బరిలో దిగి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈయన కూడా టీపీసీసీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. తూరుపు ప్రకాష్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి బిజెపి కౌన్సిలర్‌గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన జగ్గారెడ్డి అనంతరం సంగారెడ్డి మున్సిపాలిటీ చ్కెర్మెన్‌గా కొనసాగుతూ టిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందారు,.అనంతరం కేసీఆర్ తో ఏర్పడ్డ విభేదాల కారణంగా ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో మెదక్ లోకసభ బిజెపి అభ్యర్థిగా పోటి చేసి ఓటమి పాలయ్యారు. 2015 లో కాంగ్రెస్ పార్టీలో చేరి 2018 జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.

మైనార్టీ నాయకుడు మహమ్మద్ షబ్బీర్ అలీ బీకాంలో డిగ్రీ పూర్తి చేశారు. సొంతగా వ్యవసాయ కుటుంబం నుండి జన్మించిన ఆయన విద్యార్థి దశలోనే ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్‌లో చురుకుగా పాల్గొని రాజకీయాలలో ప్రవేశించాడు. ఆ రోజులలో షబ్బీర్ అలీ తండ్రి మహమ్మద్ మాసుం తన సొంత ఇల్లును కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం దానం చేసిన మహనీయుడు. ప్రస్తుతం కామారెడ్డి డిసిసి కార్యాలయం కొనసాగుతుంది. 1989లో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందారు. మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా కొనసాగారు. మైనార్టీ కార్మిక సంక్షేమ శాఖ లో మైనారిటీల హక్కుల సాధన కోసం, ముస్లింలకు రిజర్వేషన్ల కోసం పోరాడుతూ 2004లో కామారెడ్డి నుంచి గెలుపొంది వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రి కాగలరు. కాంగ్రెస్ పార్టీకి లాయలిస్ట్. కొన్ని దశాబ్దాల కాలంగా పార్టీలో కొనసాగుతున్న ఇతను టిపిసిసి అధ్యక్ష పదవి కోసం కృషి చేస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా దానసరి అనసూయ అలియాస్ సీతక్క ములుగు నియోజకవర్గంలో ఆమె కంటూ ప్రత్యేక పేరును సాధించుకోగలిగారు. ప్రజల హక్కుల సాధన కోసం సీతక్క పట్టుదలతో ఎల్ఎల్‌బి చేసిన అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్ డి చేశారు. ములుగు నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొంది ప్రస్తుతం గిరిజన శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు మహిళా రిజర్వేషన్ నుండి సీతక్క టీపీసీసీ అధ్యక్షు పదవి కోసం బరిలో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్ష పదవి కోసం ఏఐసిసి చేస్తున్న కసరత్తులో ఎవరికి వరించినున్నదో వేచి చూడాల్సిందే. ప్రతిష్టాత్మకంగా ఉన్న తెలంగాణ పార్టీ అధ్యక్ష పదవి ప్రస్తుత క్లిష్టమైన రాజకీయ పరిస్థితులలో ఎవరికి వివరించనున్నదో వేచి చూడాల్సిందే.

TIMES OF VARTHA (24-05-24)ff_times of varha main (13-2).qxd 5/24/2024 5:48 AM Page 7



# ప్రజాతంత్ర యువజన సమాఖ్య మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బుద్ధ జయంతి

**డివైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య మండల కమిటీ ఆధ్వర్యంలో బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వి. చెన్నకేశవులు హాజరై పూల మాలవేసి ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దాశనీయకుడని ఆయన చూపిన మార్గం ఆచరణనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం మండల కార్యదర్శి రాజశేఖర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఐద్వా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, జగన్, సతీష్, లక్ష్మణ్, మల్లేష్, అభి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు...

# జాజిరెడ్డిగూడెం గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి రూ.2500ల విలువ గల పుస్తకాలను డాక్టర్ దేవరకొండ కృష్ణ అందజేశారు. దాతలు ముందుకు రావడంతో శాఖ గ్రంథాలయ పాఠకుల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే మండల కేంద్రంలో గల గ్రంథాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేసి పాఠకులకు చేయూతగా నిలవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీనివాస్, పాఠకులు బండారి నవీన్ కుమార్, పెంటగాని రాజు, చిన్నబోయిన పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆమోదించిన నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**రైతులు విత్తన బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి**

**అశ్వారావుపేట అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం**

**రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్ నమోదు: సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి**



టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

ప్రభుత్వ ఆమోదం కంపెనీ విత్తనాలు కాకుండా నాసరికం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వరావుపేట అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం విత్తన డీలర్లను హెచ్చరించారు. గురువారం చంద్రుగొండ రైతు వేదికలో అగ్రికల్చర్, పోలీస్ డిపార్ట్మెంట్, ఆధ్వర్యంలో ఐదు మండలాల స్థాయి విత్తన, పురుగు మందుల, డీలర్లు, షాపుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అశ్వరావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మండలాలకు చెందిన విత్తన డీలర్లు, పురుగుమందు షాపుల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం మాట్లాడుతూ.. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తన డీలర్లు రైతులకు ప్రభుత్వం ఆమోదం పొందిన కంపెనీ విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. రైతులకు అమ్మిన ప్రతి రసీదు పై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే రైతులకు అందించే విత్తనాల వివరాలు బిల్ వెనుక ఉండాలన్నారు. రైతులకు విత్తనాలు ఇచ్చేముందు వారి భూములను పరిశీలించి విత్తనం నాటాల వద్దా అనే విషయాన్ని రైతులకు క్లుప్తంగా వివరించాలన్నారు. ముఖ్యంగా భూమిలో తేమశాతాన్ని గుర్తించాలన్నారు. రైతులు వారి ఇష్టమైన విత్తనాలను అడిగినప్పుడు వాటిని మాత్రమే విక్రయించాల న్నారు. అలా కాదని ఇవి మంచివి అవి మంచివి అని రైతులకు బలవం తంగా మీరు విత్తనాలు అంట కడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఈ ప్రాంతం మొత్తం గిరిజన ప్రాంతం కాబట్టి గిరిజనులకు ఎలా పంటలు వేయాలో ఇప్పటివరకు తెలియదని. వాటికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఏఈవోలు, విత్తన డీలర్లు, గ్రామాల్లో పర్యటించి రైతులు అవగాహన పెంపొందించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయం యాజమాన్యం పద్ధతిలో జరిగే విధంగా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులపై ప్రత్యేక దృష్టి సారించిందని. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు స్క్వాడ్లను నియమించడం జరిగిందన్నారు. ఏ క్షణంలోనైనా వారు షాపులపై రైట్ చేసే అధికారం ఉందన్నారు. అలాగే రైట్స్ చేసే సమయంలో ఎవరైనా కావాలని చెప్పి షాపులను మూసివేస్తే. అట్టి షాపుల లైసెన్సులను సైతం రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు కూడా ప్రభుత్వం ఆమోదం పొందిన విత్తనాలనే కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా తిరిగి అమ్మేవారి వద్ద ఎట్టి పరిస్థితుల్లో కూడా కొనుగోలు చేయవద్దన్నారు. అలా ఎవరైనా విత్తనాల అమ్మినట్లు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానికంగా ఉన్న వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి మాట్లాడుతూ... రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే ఆ షాపు యజమానిపై పీడి యాక్ట్ కింద నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు కంపెనీ వివరాలు తెలియవు కాబట్టి. ఆ విత్తనాలు మీరే తెచ్చి అమ్ముతున్నారు కనుక ఆ బాధ్యత కూడా మీపైనే ఉంటుందన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వ ఆమోదించినా విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. అలాగే రైతులు కూడా తాము కొనుగోలు చేసిన బిల్లులను తమ పంటలు అమ్ముకునేంతవరకు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఏవోలు వినయ్, కరుణామయి, నవీన్, అనూష, ఏఈఓ లు విత్తన, పురుగుమందుల, షాపుల డీలర్లు, పాల్గొన్నారు.

# భువనగిరి ఏరియా ఆసుపత్రిలో పడకేసిన వైద్యం..

- కురుస్తున్న అకాల వర్షాలు.. కొన్ని గంటలపాటు పోయిన కరెంటు
- ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మూడు జనరేటర్లు.. ఆన్ చేయని ఆసుపత్రి ఎలక్ట్రీషన్
- సెల్ ఫోన్ వెలుతురులో వైద్యం అందిస్తున్న నర్సు, చిట్టీలు రాస్తున్న డాక్టర్
- అప్ అండ్ డౌన్ చేస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ఎంఓ
- అత్త పత్తాలేని డాక్టర్లు?
- ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓలపై చర్యలకు ప్రజల డిమాండ్..?




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఉన్న నాలుకకు మందిస్తే... కొండ నాలుక పోయినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి లో అటువంటి పరిస్థితులు గత కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతవరకు ఆర్థికపరమైన నిధులు మంజూరు చేయకపోవడమే గాక మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం భూమి పరిశీలన గాని, ప్రైవేట్ బిల్డింగ్ అని సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టలేదు. ఉన్నటువంటి వంద పడకల ఆసుపత్రికి 200పడకల ఏరియా ఆసుపత్రిని అప్గేడ్ చేయాల్సింది. వీటన్నిటిపై దృష్టి సారించని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులు ఉన్న ఫలంగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం, మళ్లీ వారికి డిప్యూటేషన్ పై భవనగిరి ఏరియా ఆసుపత్రిలో పనిచేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయడంతో అలసత్వం వహించిన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లా కనుసన్నల్లో ఆసుపత్రి వైద్యం పడకేసింది. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మూడు జనరేటర్ లను ఏర్పాటు చేసింది. జనరేటర్లకు కావలసిన డిజిల్ కొనుగోలు కోసం నిధులు మంజూరు చేసింది. కానీ విద్యుత్ అంతరాయం వచ్చినప్పుడు ఈ జనరేటర్ లను ఆన్ చేయటానికి నియమించబడ్డ ఎలక్ట్రీషన్ గత కొంతకాలంగా ఆసుపత్రికి రావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ కారణంతో ఏరియా ఆసుపత్రికి వచ్చిన రోగులను వైద్యం అందించేందుకు అందుబాటులో ఒక డాక్టర్ సెల్ ఫోన్ వెలుతురులో చిట్టీలు రాయటం, నర్సు ఏమో రోగికి ఇంజక్షన్ ఇవ్వడం భువనగిరి పట్టణంలో చర్చనీయంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆసుపత్రి లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. నిత్యం ఇష్టాను సారంగా ఏరియా ఆసుపత్రి లో విధులు నిర్వహించేందుకు వస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓలు హైదరాబాదులో ఉండటంతో ఆసుపత్రిలో బుధవారం రాత్రి విద్యుత్ సరఫరా లేకపోవడంతో కమ్మ చీకట్లు ఏర్పడ్డాయి. గురువారం ఉదయం సుమారు 12 గంటలకు ఆసుపత్రికి వచ్చిన సూపరింటెండెంట్ జనరేటర్ లను ఆన్ చేసి చూశారు. జనరేటర్ పై తొండ పడటంతో విద్యుత్ అంతరాయం కలిగిందని సింపుల్ గా కొట్టిపారేశారు. ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం 12 మంది సివిల్ సర్జన్ డాక్టర్ల పోస్టులను మందు చేసి ఉండెను. కానీ కేవలం 9 మంది డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. కానీ అందులో ఏ ఒక్కరు ఎప్పుడు వస్తారు ఎప్పుడు హైదరాబాద్లో ప్రవేట్ వైద్యం చేస్తారో తెలియకుండా ఉందని పలువురు ఆరోపించారు. అదేవిధంగా 11 మంది డిప్యూటీ సివిల్ సర్జన్లను నియమించాల్సి ఉండగా కేవలం ఇద్దరిని మాత్రమే ప్రభుత్వం నియమించిందని సంబంధిత అధికారులు తెలిపారు. 26 మంది డిప్యూటీ సివిల్ సర్జన్లు ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం 17 మంది డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. అందులో కేవలం డాక్టర్లైన స్వప్న, శిరీష, సృజన, ఈశ్వర్ వరుణ్ రెడ్డి, అనిల్ కుమార్, సైదులు రెడ్డి, భార్గవిలు మాత్రమే నిజాయితీగా ఆసుపత్రిలో క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తున్నట్లు రోగులు తెలిపారు. ఏంటి ఆసుపత్రి డాక్టర్ భార్గవ్ విధుల్లో ఉండగానే బాలాజీ క్లినిక్ ప్రైవేట్ ఆస్పత్రుల లో వైద్యం చేసి తిరిగి దవాఖానాకు వస్తారని పలువురు ఆరోపిస్తున్నారు. మెడికల్ కాలేజ్ ఏర్పాటు పేరిట బదిలీ అయిన నర్సులందరూ తిరిగి ఆస్పత్రిలోనే డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. అంతేగాక కోవిడ్ అనంతరం ఆసుపత్రికి మంజూరైన ఎనిమిది వెంటిలేటర్స్, ఒక ఐసీయూ యూనిట్ ఏర్పాటు చేయడంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ అలసత్వం వహించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. భువనగిరి ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వ ఉద్యోగం హైదరాబాదులో ప్రైవేట్ సేవలన్న చందాన ఆస్పత్రి డాక్టర్ల వ్యవహారం కనిపిస్తుందని ఏరియా భువనగిరి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రి అడ్వైజరి కమిటీ చైర్మన్ గా నియమితులైన జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఈరోజు వరకు ఏరియా ఆసుపత్రి సందర్శించి అలసత్వం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. నేటి ఆధునిక యుగంలో వైద్య పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న భువనగిరి ఏరియా ఆసుపత్రి డాక్టర్ మాత్రం వైద్యం కోసం వచ్చే ఎమర్జెన్సీ పేషంట్లను తదుపరి వైద్య సేవల కోసం గాంధీ ఆసుపత్రికి, ఉస్మానియా ఆస్పత్రికి, ప్రైవేట్ ఆసుపత్రికి రిఫర్ చేస్తూ బోనగిరి ఏరియా ఆసుపత్రి ఆసుపత్రిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరోపించారు. గతంలో కూడా ఈ ఆస్పత్రిలో నెలకొని ఉన్న పరిస్థితులను వివరిస్తూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఫిర్యాదు



సంఘటన జరిగిన మరుసటి రోజు సుమారు 12 గంటలకు ఆసుపత్రి చేరుకున్న సూపరింటెండెంట్ నాయక్

చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి కి 500 మీటర్ల ప్రాంగణంలో ఎటువంటి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లు గాని, పాథలాజికల్ లాబరేటరీ గాని, ఏర్పాటు చేయకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికీ, పుట్టగొడుగుల ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో ఉండటంతో ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ నర్సింగ్ డాక్టర్లుగా విధులు నిర్వహిస్తూ రెండు చేతుల కనక వర్షం కురిపించుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాక ప్రైవేట్ ఆస్పత్రుల మధ్య పోటీ నెలకొనడంతో ఇటీవల ఒక ప్రైవేట్ నర్సింగం నిర్వహిస్తున్న వ్యక్తి మరో ప్రైవేట్ నర్సింగ్ నిర్వహిస్తున్న వ్యక్తి పై దాడులు చేయటానికి ప్రవేట్ వ్యక్తులను పేరేపించడంతో హత్య యత్నానికి పాల్పడటం వారిపై టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అంతేగాక ఎటువంటి విద్యార్హతలు లేకున్నా ఒక ప్రైవేట్ నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్న ఒక వ్యక్తిపై క్రైమ్ నెంబర్.154/2022, క్రైమ్ నెంబర్ 192/2022, క్రైమ్ నెంబర్ 193/2023, క్రైమ్ నెంబర్ 195 /2022, అండర్ సెక్షన్ 420, 448, 509 సెక్షన్ల కింద కేసు నమోదు అయినట్టు విశ్వసనీయా సమాచారం.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఏరియా ఆసుపత్రిలో రైతు సేవలు అందిస్తున్న సూపరింటెండెంట్, ఆర్ఎంఓలతో పాటు అందుబాటులో ఉన్న డాక్టర్లతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందిస్తూ భువనగిరి ఏరియా ఆసుపత్రి రెఫెరల్ ఆసుపత్రిగా ఉన్న పేర్లు తొలగించి ఆసుపత్రిలోనే ఉన్నతమైన వైద్య సేవలను అందించే విధంగా పేరు తెచ్చుకోవాలని ప్రజలు కోరుచున్నారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రికి పదిగజాల లోపల ఉన్న ప్రైవేటు నరసింహులుజికల్ క్లినిక్ లపై వారి విద్యా అర్హతలు, వారి దగ్గర ఉన్న టెక్నాలజీకి సంబంధించిన పరికరాలు తదితర అంశాలపై విజిలెన్స్ అధికారులతో దాడులు నిర్వహించి వారిపై చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేత

**మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి శివ కుమార్ రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించారు.వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం కలిగివున్న కార్యకర్త కావడంతో వెంటనే స్పందించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు శ్రీ డా.గాదరి కిశోర్ కుమార్ వారికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలు మరియు పోస్టుమార్టం రిపోర్టులను భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపడం జరిగింది. వారికి మంజూరైన భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును గురువారం వారి కుటుంబ సభ్యులు అంజమ్మకు రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామదేవతలకు బోనాలు



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి, ఐదో వార్షికోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలోని మహిళలందరూ పరమాన్నం బోనాలు తయారు చేసి ముత్యాలమ్మకు, బొడ్రాయి, నైవేద్యం సమర్పించారు. ముందుగా గ్రామంలోని మహిళలందరూ బొడ్రాయికి, ముత్యాలమ్మ కు, నీటితో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ ఈ కృష్ణయ్య, కార్యదర్శి మద్దిరాల చిన్న పిచ్చయ్య, రాజు, జనార్ధన్, బి కోటేశ్వరరావు, రాచకొండ నాగేశ్వరరావు, చిమటా పుల్లయ్య, తిరుపతయ్య, భాస్కర్, గాలం రవి మద్దిరాల పెద్ద పిచ్చయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కాదు..ప్రతీకార పాలన

(మొదటి పేజీ తరువాయి)..

వచ్చిన ఐదు నెలల్లోనే కొల్లాపూర్ నియోజకవర్గంలో రెండవ హత్య శ్రీధర్‌రెడ్డిదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన మరిచి ప్రతీకార పాలన సాగిస్తోందని, ఇది అంత మంచిది కాదని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే మంత్రి జూపల్లి కృష్ణా రావును బర్తరఫ్ చేయాలని సిఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. కాగా, తమ పార్టీ కార్యకర్తలపై మంత్రి జూపల్లి అనుచరులు దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం విడ్డూరమని మండిపడ్డారు. నియోజకవర్గంలో జరుగుతున్న దాడులపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో జ్యుడీషియల్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. జూపల్లి పేరుతో మృతుడు శ్రీధర్‌రెడ్డి తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు మంత్రి పేరును తప్పించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రేక్షక పాత్ర పోషిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పార్టీ నాయకులపై జరుగుతున్న దాడులపై 15 రోజుల క్రితం తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డి డిజిపిని కలిసి విన్నవించారని అన్నారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇకనైనా తమ కార్యకర్తలపై దాడులు ఆపకపోతే మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.

**శ్రీధర్ రెడ్డి హత్యపై సిబిఐ విచారణ చేపట్టాలి**
**మాజీ ఎంఎల్ బీరం హర్షవర్ధన్‌రెడ్డి**

మండల పరిధిలోని లక్ష్మీపల్లిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎంఎల్ఎ బీరం హర్షవర్ధన్‌రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. శ్రీధర్‌రెడ్డి హత్య ముమ్మాటికీ రాజకీయ హత్య అని అన్నారు. శ్రీధర్‌రెడ్డి మండలంలో మంచి పేరుపొందిన వ్యక్తి అని, అతని రాజకీయ ఎదుగుదల గిట్టని కొందరు వ్యక్తులు మంత్రి జూపల్లి ప్రోద్బలంతోనే హత్య చేశారని ఆరోపించారు. ఆందోళన కార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.